తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
12 అక్టోబర్ 2025
పేజీలు : 10


## యథా విధిగా ప్రజావాణి


### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



సంగారెడ్డి, అక్టోబర్ 11 ( జనం సాక్షి) వివిధ సమస్యలపై ప్రజలు తమ అర్జీలు, ఫిర్యాదులు సమర్పించుకునే ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 13వ తేదీన యథావిధిగా నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, నేడు ఒక ప్రకటన లో తెలిపారు.జిల్లాలోని ప్రజలంతా ఈ విషయాన్ని గమనించి, తమ సమస్యలు, ఫిర్యాదులు, వినతులు సంబంధిత అధికారులకు అందజేయడానికి ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావచ్చని కలెక్టర్ సూచించారు.

# 'కాంగ్రెస్' లో భారీగా చేరిక..



**బిసిలకు 42శాతం**
**రిజర్వేషన్లు అమలు చేసి తీరుతాం**

- వివిధ పార్టీలకు చెందిన 500 మంది
- కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక పార్టీ కండువా కప్పి పార్టీలోకి
- సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే, మంత్రి
- పార్టీలో సముచిత స్థానం ఉంటుంది:
- ఎమ్మెల్యే, మంత్రి



" ఎమ్మెల్యే, మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన మైత్రి యాదయ్య వారి మిత్ర మండలి సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిలు యాదవ్, బిజెపి నుంచి మండల ఓబిసి అధ్యక్షులు గోపి తదితరులు..

2

ఘనంగా..

# ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

- ఆకట్టుకున్న పథ సంచలన్
- అడుగడుగునా పూలు చల్లి అఖండ స్వాగతం
- సమర సత నిర్మాణమే సంఘలక్ష్యం
- సంస్కార భారతి ప్రాంత సహకార దర్శి చక్రవర్తి వేణుగోపాల్

3, 6








2

భారతరత్న జయప్రకాశ్ నారాయణ
## 123వ జయంతి వేడుకలు

# మున్సిపల్‌లో అక్రమ వసూళ్లు!

**మున్సిపల్ కమిషనర్, మాజీ చైర్మన్ అక్రమాల పై చర్యలు తీసుకోవాలి**



- అడిగినంత డబ్బులు ఇవ్వకుంటే మున్సిపల్ ఇండ్లు కూల్చివేత
- బాధితులు ఎన్ని సార్లు పిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు
- మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్

అమీన్పూర్, అక్టోబర్ 11 (జనం సాక్షి) పటాన్ చెరు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బిఆర్ఎస్ నాయకులు కాట రాజు గౌడ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పటాన్ చెరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి చేస్తున్న ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది ఆయన ఏ పని చేసిన దానికి ఎంత ఖర్చు అయిన ఆ భారం అంత అమాయకపు ప్రజలను భయభ్రాంతులకు గురి

..మిగతా 2లో

## మున్సిపల్ .. అక్రమ వసూళ్లు ..

(మొదటి పేజీ తరువాయి)

చేసి అక్రమంగా వసూళ్లు చెయ్యడమే పాండురంగారెడ్డి పని పెట్టుకున్నారని విమర్శించారు. అడిగినంత ఇవ్వకుంటే ఇండ్ల పైకి బుల్డోజర్లు వ్యక్తిగత దాడులు చెయ్యడం ఏంటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవి కాలం ముగిసిన తరువాత మున్సిపల్ అధికారులు పాండురంగరెడ్డికి ఎందుకు ఊడిగం చేస్తున్నారో అమీన్ పూర్ ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న పాండురంగరెడ్డి అక్రమ కట్టడాలపై ఇదే మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదు ప్రశ్నించారు. మున్సిపల్ అధికారులకు కూడా ఈ అక్రమ వసూళ్లలో భాగం ఉందా అని ఆయన ప్రశ్నించారు. అమీన్ పూర్ మున్సిపల్ కమీషనర్ జ్యోతి రెడ్డి, %ూూ% పవన్ అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాండురంగారెడ్డికి అనుకూలంగా పనిచేస్తున్నారనీ ఆరోపించారు. సోమవారం నాడు జిల్లా ఎస్పీ గారు మరియు కలెక్టర్ గారికి పాండురంగారెడ్డి అక్రమ కట్టడాల వివరాలను ఆధారాలతో అందించి క్రిమినల్ యాక్ట్ కింద కేసు నమోదు చేయించి బాధితులకు న్యాయం జరిగే వరకు వారికి అండగా ఉండి బిఆర్ఎస్ తరపున పోరాడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కోలన్ బాల్ రెడ్డి గారు,కాట రాజు గౌడ్ గారు,ఐలాపూర్ మాణిక్ యాదవ్ గారు,మేరాజ్ ఖాన్ గారు,మరియు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా నిధికి చేయూత ఇవ్వాలి

**విద్యా నిధి నుంచి వైద్య విద్యార్థినికి ఆర్థిక సహాయం**
**25 వేల రూపాయలను ప్రకటించిన ఎమ్మెల్యే**
**దాతలు ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపు**
**ప్రియా ఆంజిల్ ను అభినందించిన ఎమ్మెల్యే**



మహబూబ్‌నగర్ టౌన్ అక్టోబర్ 11(జనం సాక్షి ) మహబూబ్ నగర్ నగరానికి చెందిన జర్నలిస్టు శామ్యూల్ సుందర్, పార్వతి ప్రసన్నల కుమార్తె సి.ప్రియా ఏంజిల్ కు నీట్ ఎంట్రెన్స్ టెస్ట్ నందు రాష్ట్ర స్థాయిలో 5600 ర్యాంకు సాధించి, మొదటి ఫేజ్ లోనే వనపర్తి ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నందు ఎంబిబిఎస్ సీటు పొందింది, కానీ తన కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోవడం వలన ఆమె కళాశాల ఫీజును కూడా చెల్లించలేని దీనస్థితిలో ఉన్నట్లు స్థానిక పాత్రికేయ మిత్రులు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి ఇట్టి విషయాన్ని తీసుకుపోగా, ఎమ్మెల్యే సదరు వైద్య విద్యార్థిని క్యాంపు కార్యాలయానికి పిలిపించుకుని మాట్లాడారు. తన కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో టి మొదటి నుంచి కల్వకుర్తి లోని మైనారిటీ ప్రభుత్వ గురుకుల కళాశాల లో నాల్గవ తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుకున్నాని, తనకు ఇంటర్మీడియట్ లో 960 మార్కులు వచ్చాయని, నీట్ లో సైతం రాష్ట్ర ర్యాంకు 5600 వచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు. డాక్టర్ కావాలన్నది తన తండ్రి ఆశయమని, తన తండ్రి ఆశయం కోసం చిన్నప్పటి నుంచి కష్టపడి బాగా చదువుతున్నాని ఎమ్మెల్యే తెలిపింది. తన తండ్రి ఆర్థిక పరిస్థితి బాగా లేదని తన కుటుంబ పోషణ కూడా కష్టంగా ఉందని ఎమ్మెల్యే వివరించారు, ఎమ్మెల్యే వెంటనే స్పందించి, విద్యా నిధి నుంచి 25 వేల రూపాయలను వైద్య విద్య కోసం సదరు విద్యార్థినికి అందిస్తామని హామీ ఇచ్చారు. ఇలాంటి సరస్వతి పుత్రికలను ప్రొత్సహించేందుకు నగరంలోని పారిశ్రామిక వేత్తలు, వివిధ వ్యాపార రంగంలో అగ్రస్థానంలో నిలిచిన వారు, ఉద్యోగులు తమవంతుగా విద్యా నిధికి చేయూత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థిని, వారి తల్లిదండ్రులు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, పాత్రికేయులు అశోక్, శేఖర్ గౌడ్, రవీందర్, బాలు మరియు విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మత్స్యసహకార సంఘం ఉమ్మడి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు అంగని దుర్గేష్ మృతి

మెదక్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 11( జనం సాక్షి):మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు అంగని దుర్గేష్ (54) గుండెపోటుతో మృతి చెందారు. మెదక్ పట్టణానికి చెందిన దుర్గేష్ గత కొంత కాలంగా హైదరాబాద్లో ఉంటున్నాడు. శనివారం ఉదయం వాకింగ్ వెళ్లి వచ్చిన తర్వాత ఇంట్లోనే గుండెపోటు వచ్చింది. వెంటనే కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆయన మృతదేహాన్ని రాత్రి మెదక్కు తీసుకొచ్చారు. దాంతో ఏర్పడిన తాత్కాలిక కమిటీలో దుర్గేష్ సభ్యుని తోపాటు మెదక్ పట్టణ అధ్యక్షునిగా కొనసాగుతున్నాడు. ప్రజాప్రతినిధులు, పట్టణ మత్స్యకారులు సంతాపం వ్యక్తం చేశారు.

## భారతరత్న జయప్రకాశ్ నారాయణ 123వ జయంతి వేడుకలు

మహబూబ్‌నగర్ టౌన్ అక్టోబర్ 11(జనం సాక్షి ) జయప్రకాశ్ నారాయణ 123 జన్మదినం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం సమీపంలోని జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో ఆయన విగ్రహానికి పూలమాసి నివాళులు అర్పించారు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి. ఈ సందర్బంగా నిర్వహించిన.రక్తధాన శిబిరంను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యా ప్రయోజనాల కోసం, ఆంగ్ల భాషాలో నైపుణ్యం సాధించుకునే విధంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ టోఫెల్ ను ప్రారంభించారు. టోఫెల్ పరీక్షకు అర్హత సాధించేందుకు రూరల్ విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు అనంతరం ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలకు కొరత లేదని.. వాటిని అందిపుచ్చుకునే అవసరం మన విద్యార్థులకు ఉందన్నారు. అందుకు కావాల్సిన సాంకేతికత అందించడమే ఇప్పుడున్న లక్ష్యమన్నారు. అందుకు అనుగుణంగా గత 30 ఏళ్ల నుంచి ఉన్న పాఠ్యాంశాలను మార్చడం జరుగుతుందని వెల్లడించారు. ఐటిఐ స్థానాల్లో ఏటీసీ కేంద్రాలను వంటివి ఏర్పాటు చేసి ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో ఫార్మాలో ఎంతో అభివృద్ధి జరుగుతుందని.. అందులో కావాల్సినన్ని ఉద్యోగాలు ఉన్నాయని అన్నారు. భారతదేశం ప్రపంచంతో పోటి పడుతోందని.. దేశంలో ధినదినభివృద్ధి జరుగుతుందని.. 2047 వరకు ప్రపంచలోనే మొదటి స్థానంలో నిలిస్తుందని... రైజింగ్ 2047 తో తెలంగాణ రాష్ట్రం సైతం ఓ విజన్ తో ముందుకు పోతుందన్నారు. ఈ నెల 5 నుంచి 12వ తేది వరకు సమాచార హక్కు చట్టం వారోత్సవాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 25వేల మందికి ఈ చట్టంపై అవగాహన కల్పించినట్టు వెల్లడించారు. సమాచార హక్కు చట్టం అనుకు నంతా మేరకు అమలు కావడం లేదని.. అమలుకు కొంత ఇబ్బందులు ఉన్న మాట



వాస్తవేనని అవగాహనతో దాన్ని అదిగమిస్తామని పెర్కొన్నారు. కళాశాల చైర్మన్ కెస్ రవికుమార్ మాట్లాడుతూ లోక్ నాయక్ భారత రత్న జయప్రకాశ్ నారాయణ్ ఒక గొప్ప రాజకీయవేత్త అని అమెరికాలో యంస్ పూర్తి చేసుకుని భారత దేశంలో సర్వోదయ ఉద్యమం మరియు భూదాన్ ఉద్యమంలో పాల్గొన్నడని తెలిపారు.జీవితములో ఎలాంటి పదవులు ఆశించకుండా లోక్ సేవక్ గా ఉండి లోక్ నాయక్ గా గుర్తింపు పొందాడని తెలిపారు.1977 వ సంవత్సరంలో ఎమర్జెన్సీ విధించినపుడు సంపూర్ణ క్రాంతి విప్లవం అనే నినాదంతో ఉద్యమం చేశాడని తెలిపారు.కళాశాల సెప్టెంబర్ నెలకు సంబంధించి న్యూస్ లేటర్స్ ఆవిష్కరించారు. అలాగే ఈ విద్య సంవత్సరములో ఇంజనీరింగ్ విభాగంలో 500 మంది చేరిన సందర్భంగా కేక్ కట్ చేసి సంతోషము వ్యక్త పరిచారు. దానితో పాటు కళాశాలకు చెందిన ప్రొఫెసర్ సాయికృష్ణకు లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయన్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అంద చేశారు. కళాశాల కార్యదర్శి వి వెంకటరామరావు, ప్రిన్సిపాల్ డా పి కృష్ణమూర్తి, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా విఇ చంద్రశేఖర్ పరీక్షల నిర్వహణ అధికారి శ్రీ కోటల సందీప్ కుమార్, పాలమూరు బ్లడ్ బ్యాంక్ కార్యదర్శి శ్రీ బాలయ్య, అన్ లైన్ అసిస్మెంట్ ఇంచార్జి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు మొత్తం 85 మంది విద్యార్థులు రక్త దానం చేశారు

## కాంగ్రెస్‌లో భారీగా చేరిక



మహబూబ్‌నగర్ బ్యూరో అక్టోబర్ 11(జనం సాక్షి): బిసి సామాజిక వర్గానికి చెందిన మైత్రి యాదయ్య వారి మిత్ర మండలి సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిలు యాదవ్ మరియు హన్వాడ మండల బిజేపి (ఓబిసి ) అధ్యక్షులు గోపితో పాటు సుమారు 500 మంది వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు మహబూబ్ నగర్ నగరంలోని క్రౌన్ ఫంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక, యువజన క్రీడలు, మత్స్య శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన, బిసిల ఆత్మగౌరవం కోసం పనిచేసే పార్టీ అని, పేదల కోసం మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. మైత్రి యాదయ్య వారి మిత్ర మండలి సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. వీరి చేరిక వలన కాంగ్రెస్ పార్టీకి మరింత బలం పెరుగుతుంది అన్నారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అన్యాయాన్ని ఎదిరించి, న్యాయం కోసం నిస్వార్థంగా పనిచేసిన వ్యక్తి మైత్రి యాదయ్య అని, ఇలాంటి వ్యక్తి కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. రెండు బలమైన సామాజిక వర్గాలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభసూచకం అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన యాదయ్యకు ఇతర నాయకులకు సముచిత స్థానం ఉంటుంది అని ఆయన స్పష్టం చేశారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చట్టపరంగా అన్నింటినీ అధిగమించి, ఎన్నికలకు పోతే అది జీర్ణించుకోలేక కొందరు కోర్టుకు పోయారని, ఇది చాలా బాధాకరం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో, బిసి మంత్రులు సుప్రీంకోర్టులో పోరాటం చేసైనా రిజర్వేషన్ అమలు అయ్యేలా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. సోనియా గాంధీ 2004 ఎన్నికల కంటే ముందు తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తామని మాట ఇచ్చారని ఆ మాట ప్రకారం 2014 లో పార్లమెంటులో బిల్లు పెట్టి అన్ని పార్టీలను ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ ప్రజలకు సోనియా గాంధీ అండగా నిలబడ్డారని ఆయన చెప్పారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ద్వారా విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థ ఎన్నికల్లో అవకాశం కల్పించేందుకు అసెంబ్లీలో చర్చించి, ఆర్డినెన్సును తెచ్చి జీవో జారీ చేసింది అని గుర్తు చేశారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి కృతనిశ్చయంతో ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, సంజీవ్ ముదిరాజ్, మిథున్ రెడ్డి, వినోద్ కుమార్, ఎన్ పి వెంకటేష్, లక్ష్మణ్ యాదవ్, పెద్ద విజయ్ కుమార్, మారేపల్లి సురేందర్ రెడ్డి, ఆనంద్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ సిరాజ్ ఖాద్రీ, గోనెల శ్రీనివాస్ ముదిరాజ్, రవికిరణ్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఎర్రవల్లి సరస్వతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో

## అథ్లెటిక్స్ టోర్నమెంట్

గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 11 (జనం సాక్షి) : జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలో సరస్వతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో సరస్వతి ఇంటర్నేషనల్ సి బి ఎస్ ఇ నందు అథ్లెటిక్స్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి క్రీడాకారులందరికి శుభాకాంక్షలు తెలియపరుస్తూ వారందరికీ క్రీడలపట్ల మెలకువలు తెలియపరుస్తూ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్నటువంటి నాలుగు పాఠశాలలకు సంబంధించిన సరస్వతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించడం ఆనందదాయకము అంటూ క్రీడా స్ఫూర్తి పెంపొందించుకోవడం వలన మానసిక ఉల్లాసాన్ని ఇస్తుందని ప్రతి విద్యార్థి క్రీడల వలన ఫిజికల్‌గా, జ్ఞాపకశక్తి కూడా మెరుగుపడుతుందని ప్రతి ఒక్కరూ క్రీడలతో శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించవచ్చని చైర్మన్ గోవర్ధన్ రెడ్డి అన్నారు. పండగ వాతావరణం లో జరుగుతున్న సంబరంలో అనిపించింది అని కూడా మీరందరూ పాఠశాలలకు రెండవ శనివారం సెలవు దినముగా ప్రకటించిన కూడా




సెలవు తీసుకోకుండా క్రీడలపై ఉన్న ఆసక్తి మీ అందరిని చూస్తా ఉంటే మీరందరు ప్రతిభవంతుల అవుతారని అన్నారు. అథ్లెటిక్స్ పోటీలలో విజేతలుగా బాల బాలికల విభాగంలో రాఘవేంద్ర హై స్కూల్ శాంతినగర్ విద్యార్థులు మొదటి స్థానాలను కైవసం చేసుకున్నారు. రెండవ బహుమతులు ఎర్రవల్లి సరస్వతి ఇంటర్నేషనల్ ఏసీ క్యాంపస్ విద్యార్థులు కైవసం చేసుకున్నారు.గెలుపొందిన వారికి సిల్డ్, సర్టిఫికెట్స్ అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి సరస్వతి గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ వీర శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి, ప్రిన్సిపాల్ నందిని కేని, ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మోసం చేయడమే నైజం

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు చిత్తశుద్ధి లేదని ఆరోపణ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 (జనంసాక్షి):** బిసిల కు 42శాతం రిజర్వేషన్లు కోర్టు కొట్టి వేయడంతో కాంగ్రెస్ అసలు రంగు బయట పడిందనీ ఆపార్టీకి మోసం చేయడమే అలవాటు తప్పా చిత్తశుద్ధి లేదని నారాయణపేట పట్టణ, మండల బిఆర్ఎస్ అద్యక్షులు విజయ్ సాగర్, వేపూరు రాములు విమర్శించారు.శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసిల పై కపట ప్రేమ వలకబోస్తు 42శాతం బిసి రిజర్వేషన్ల పేరుతో బిసిలను మోసం చేసిందని అన్నారు.బిసి రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ పార్టీ కి ఎలాంటి చిత్తశుద్ధి లేదని జి ఓ 9 నీ కోర్టు కొట్టి వేయడంతో మరోసారి మోసం బయట పడిందని అన్నారు.నిజంగా బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని చిత్తశుద్ధి ఉంటే పకడ్బందీగా ప్రకటించాలసి ఉందన్నారు..అసెంబ్లీ తీర్మానం చేసి గవర్నర్ కు పంపిన బిల్లుపై గడువు ముగియకుండా గవర్నర్ నిర్ణయం కోసం ఎదురు చూడకుండా 42 శాతం బిసి రిజర్వేషన్లను ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించా రు.అంతేకాకుండా కులగణన వివరాలు కోర్టులో ప్రవేశ పెట్టకపోవడం మోసమేనని అన్నారు.ఎలాగో ఎవరైనా కోర్టుకు వెళతారు జి ఓ ను కోర్టు కొట్టివేస్తే నెపాన్ని ఇతరులపై నెట్టాలనే కాంగ్రెస్ కుట్ర స్పష్టంగా కనిపిస్తుంద న్నారు.సి ఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు మోసాలతో పదవిని కాపాడు కుంటు న్నారు అని విమర్శిం చారు.బిసిల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదని అన్నారు. బిజెపి 42 శాతం రిజర్వే షన్లకు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఇచ్చిందని



అన్నారు.కేవలం కోర్టు కొట్టి వేయడంతో కాంగ్రెస్ బండారం బయట పడడంతో నెపాన్ని బిజెపి ,బిఆర్ఎస్‌ల పై నెడుతున్నారు అని మండి పడ్డారు. హామీలు విధ్మరించి బిసి లను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదనీ హెచ్చరించారు.ప్రజలు కాంగ్రెస్ కుటిల రాజకీయా లను తిప్పికొట్టే బుద్ది చెప్పాలని కోరారు.

## ఘనంగా ఆర్‌యస్‌యస్ శతాబ్ది ఉత్సవాలు

- రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వనపర్తి నగర శాఖ



**వనపర్తి బ్యూరో, అక్టోబర్ 11, (జనంసాక్షి):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శనివారం సాయంత్రం వనపర్తి నగర పురవీధుల గుండా దాదాపు 500 మంది గణవేశ్ తో ,340 మంది సాధారణ వేష స్వయం సేవక్ లు పథ సంచలన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వనపర్తి పట్టణంలోని బాలకృష్ణయ్య క్రీడా ప్రాంగణం నుంచి ప్రారంభమైన ఈ పథ సంచలన్ గాంధీనగర్ ,పాత బజార్ ,గాంధీ చౌక్ ల గుండా పాలిటెక్నిక్ ముందుకు చేరుకోగా, రెండు జట్లుగా వెళ్లిన ఈ స్వయం సేవకుల బృందం ఒకేసారి చేరుకొని వారి ప్రతిభను చాటారు. పుర ప్రజలు ఆనందోత్సాహాలతో స్వయం సేవకులపై పూల వర్షం కురిపించారు. సుమారు గత 15 రోజులుగా 8 నగర బస్తీ లలో దసరా ఉత్సవాల ను నిర్వహించడం జరిగిందన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యక్తినిర్మాణం చేస్తూ,తద్వారా సమాజాన్ని,దేశ సంక్షేమం ను ఆకాంక్షహిస్తుం దని అన్నారు.ఈ 100 ఏళ్ల సంఘం పంచపరివర్తన అనగా కుటుంబ ప్రబోధన్,పర్యావరణం, పౌరవిధులు,స్వదేశీ,సామాజిక సమరసత ను సాధించాలని లక్ష్యాన్ని దేశప్రజలకు సూచిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవాహ ఎల్ల భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు. సంఘ వివిధ క్షేత్రాలు బజరంగ్దళ్ ,హిందూ వాహిని, తపస్, విశ్వహిందూ పరిషత్, ఏబీవీపీ, బిఎంఎస్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల బకాయిలు వెంటనే చెల్లించాలి

### ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పరశురాము మాదిగ

**వీపనగండ్ల అక్టోబర్ 11 (జనంసాక్షి):** ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల మెస్ చార్జీ లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని జిల్లా ఎంఎస్ఎఫ్ అధ్యక్షులు పరశురాము మాదిగ అన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ఆరు నెలల నుంచి రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల బిల్లులను చెల్లించడం లేదని వసతిగృహాలను నడపడానికి వసతి గృహాల వార్డెన్స్ చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలను విడుదల చేసి విద్యార్థుల విద్యాసంవత్సరానికి ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు బండారు విష్ణు, ప్రవీణ్, తప్పేట మహేష్, మురళి, గౌతమ్ పాల్గొన్నారు.




# విద్యుత్ షాక్‌తో ఆవు మృతి



**వెల్దండ అక్టోబర్ 11(జనంసాక్షి) :** వెల్దండ మండల పరిధిలోని అల్లంతోట బావి తండాకు చెందిన ఇస్లావత్ జైపాల్ నాయక్ కు చెందిన పాడి ఆవు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై శనివారం సాయంత్రం మృతి చెందింది. బాధితుడి వివరాల ప్రకారం వ్యవసాయ పొలంలో పశువులను మేపుతున్నాడు గడ్డి మేస్తూ వెళ్లిన ఆవు పొలంలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ వద్దవిద్యుత్ షాక్ కు గురై అక్కడి కక్కడే ఆవు మృతి చెందింది. ఆవు విలువ సుమారు రూ. 1లక్ష 20వేలు ఉంటుందని రైతు జైపాల్ నాయక్ తెలిపారు. ప్రభుత్వం పరంగా నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతు జైపాల్ నాయక్ కోరారు.

# బైక్ నుంచి కిందపడి వ్యక్తి మృతి

- మేస్త్రి పని ముగించుకొని ఇంటికి వస్తుండగా రోడ్డు ప్రమాదం
- నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ తాపీ మేస్త్రి మృతి



**రేవల్లి, అక్టోబర్ 11 (జనంసాక్షి):** గోపాలపేట మండలంలోని బుద్దారం గ్రామా నికి చెందిన వడ్డె దాసర్ల శంకరయ్య (35) నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందు తూ శుక్రవారం మధ్యాహ్నం మరణించాడని కుటుంబ సభ్యులు తెలిపారు. సెప్టెంబర్ 29 న రేవల్లి మండలం కేశంపేట గ్రామంలో రోజూ లాగే మేస్త్రి పని చేసి తిరిగి స్వంత గ్రామం బుద్దారానికి వస్తుండగా కేశంపేట గ్రామం దాటిన తర్వాత బైకు పై నుండి కింద పడటంతో చికిత్స నిమిత్తం హైద్రాబాద్ నిమ్స్ ఆసుపత్రి కి తరలించారు. 12 రోజులుగా ఆసుపత్రి లో చికిత్స పొందు తూ శుక్రవారం మరణించాడు. మృతుడికి భార్య పద్మ, నలుగురు ఆడపిల్లలు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**చిన్న శంకరం పేట అక్టోబర్11 (జనంసాక్షి):** గజిగట్లపల్లి గ్రామానికి చెందిన తుమ్మల శ్రీనివాస్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి రమణ 2000 రూపాయలు అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పసుల శేఖర్, మాజీ సర్పంచ్ రాఘవులు, నాయకులు మధుసూదన్, దుర్గయ్య, సత్యం, శ్రీనివాస్, లక్ష్మణ్, యాదగిరి, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో భక్తుల పూజలు



**మల్దకల్ అక్టోబర్ 11 (జనంసాక్షి):** ఆదిశిల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో దేవాలయ సిబ్బంది భక్తులకు అందుబాటులో ఉండి సేవలందించారు.అనంతరం దేవాలయానికి వచ్చిన భక్తులకు దేవాలయం తరఫున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. భాగవత సప్తాహం గద్వాల మండలం పరుమాల గ్రామానికి చెందిన సురేంద్ర చారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు భాగవత సప్తాహ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ప్రముఖ ప్రవచనకర్త రాయచూరు బజ్జి జయతీర్థ చారి ఆధ్వర్యంలో ఉదయం,సాయంత్రం భాగవత,పురాణ ప్రవచనాలను భక్తులకు వినిపిస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికంగా ముందుకు వెళ్లాలని దైవభక్తి పెద్దలయెడ గౌరవం ఉన్నప్పుడే వారి జీవనం సార్థకం అవుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో శేషదాస వంశీయులు ధీరేంద్ర దాస్ మధుసూదనాచారి రమేష్ రవి పట్వారి అరవిందరావు బాబురావు వెంకోబారావు కైలాసరావు అశోక్ పాల్గొన్నారు.

## పోగుట్టుకున్న చరవాణిలను బాధితులకు అందజేసిన ఎస్సై.నందీకర్



**మల్దకల్ అక్టోబర్ 11 (జనంసాక్షి):** మల్దకల్ మండలం లోని శనివారం ఆయా గ్రామాలకు చెందిన నందకిశోర్ మద్దెల బండ,కృష్ణయ్య సద్దలోనిపల్లి,సురేంద్ర పెద్దొడ్డి గ్రామాలకు సంబంధించిన వారి సెల్ ఫోన్ లు కొన్ని నెలల క్రితం పోగొట్టుక పోవడంతో వారు అప్పట్లో మల్దకల్ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేశారు.దీనిపై మల్దకల్ ఎస్సై.నందీకర్ కేసును దర్యాప్తు చేపట్టి కానిస్టేబుల్ విజయరాజు ద్వారా సిగ్నల్ ను ట్రేస్ చేయించి సెల్ ఫోన్ లను రికవరీ చేయించి బాధితులకు అందజేశారు. బాధితులు ఎస్సై.నందీకర్ కు,కానిస్టేబుల్ విజయరాజు కు కృతజ్ఞతలు తెలిపారు.

## బీజెవైఏం రాష్ట్ర అధ్యక్షుడి ని కలసిన దివాకర్ గౌడ్



**ఉర్కొండ అక్టోబరు 11, (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ తెలం గాణ రాష్ట్ర యువమోర్చ అధ్యక్షుడిగా నియమితులైన కుండె గణేష్ ని బీజెవైఏం రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన కుండే గణేష్ ను తెలంగాణ బీజేపీ యువ నాయకులు బోల్గం దివాకర్ గౌడ్ రాష్ట్ర పార్టీ కార్యాల యంలో వారికి ఏర్పాటు చేసిన ఛాంబర్ లో సమావేశం అనంతరం వారికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యువనాయకుల తో కలిసి పెద్ద ఎత్తున విద్యార్థి నిరుద్యోగ యువత తరుపున అండగా ఉండి పోరాడాలి అని తెలిపారు .

# వైభవంగా హనుమాన్ మందిరం

## మొదటి వార్షికోత్సవ



**రాయికోడు అక్టోబర్ 11 (జనంసాక్షి):** మండల కేంద్రమైన రాయికోడ్ లోని శ్రీశ్రీ హనుమాన్ మందిరం మొదటి వార్షికోత్సవ వేడుకలను శనివారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయంలో ఉదయం నుండి ఆలయ పురోహితులు సకరామ్ జోషి,సంజీవ్ జోసీలు వేదమంత్రోచ్చరణలతో మాన్య సూక్తముచే ఆంజనేయస్వామికి అభిషేకం,పూజాకార్యక్రమాలు చేసిన తదుపరి స్వస్తి వచనము,నవగ్రహ పూజ నిర్వహించారు. మండలం,దేవత ఆహ్వానము, సర్వతోభద్రమండలం,ముఖ్య దేవత స్థాపనము, మహా గణపతి,రుద్రమన్యు హోమం నిర్వహించి హారతి కార్యక్రమం నిర్వహించారు,అనంతరం ఆలయ సన్నిదిలో అన్నప్రసాదా వితరణ చేశారు.శుక్రవారం రాత్రి అంతా దేవాలయంలో మహమ్మదాపూర్ నల్లంపల్లి రాయికోడు తదితర గ్రామాల భక్తులు భజన కీర్తనలు నిర్వహించి జాగరణ చేశారు. ఈ పూజా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అంజనేయస్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు,ప్రజలు వివిధ గ్రామాల భక్తులు,భజన భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపై ఖాన్ వ్యాఖ్యలు అనుచితం :

## బీజేపీ ఫిర్యాదు



**పాపన్నపేట, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** మెదక్ ఎంపీ రఘునందన్ రావు పై (ఎం.బి.టి ) స్పోక్ పర్సన్ అంజెదుల్లా ఖాన్ మాట్లాడిన వ్యాఖ్యలు సరికాదని మెదక్ భాజపా జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం ఏడుపాయలలో ఆయన మాట్లాడారు. ఇటీవల నాగ్సాన్ పల్లి గ్రామంలో మరణించిన ఓ కుటుంబాన్ని పరామర్శించిన నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుందన్నారు. మత సామరస్యం దెబ్బతినే విధంగా మాట్లాడిన ఆయనపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పాపన్నపేట ఠాణాలో భాజపా శ్రేణులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్,జిల్లా మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మందాపురం సతీష్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ,నాయకులు రాజేందర్,బీకొండ రాములు ఉన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కారానికి మంత్రి వివేక్ వెంకటస్వామి చొరవ

## నివేదించిన కాంగ్రెస్ నేత ఆవుల రాజీరెడ్డి



**శివ్వంపేట అక్టోబర్ 11 (జనంసాక్షి):** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణం గా సింగూరు నుంచి పెద్ద ఎత్తున జలాలు విడుదల కావడంతో మంజీరా నది తీరంలో ఉన్న ప్రధాన పైప్‌లైన్ లీకేజీ ఏర్పడింది. దీంతో మిషన్ భగీరథ ద్వారా నర్సాపూర్ నియోజకవర్గానికి ప్రతిరోజు సరఫరా అవుతున్న తాగు నిటీకీ అంతరాయం కలిగింది. ఈ సమస్యను గుర్తించిన నర్సాపూర్ నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి మంచి నీటి సమస్య పరిష్కారం కోసం హైదరాబాద్‌లో మెదక్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మంత్రితో మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునిటీ ఇబ్బందులను వివరించి, తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి వివేక్ వెంకటస్వామి నీటి సరఫరా సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా ఇంజనీర్–ఇన్‌చీఫ్ కృపాకర్ రెడ్డి మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో రంగంలోకి దిగిన సంబంధిత శాఖాధికారులు, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది పర్యవేక్షణలో మరమ్మత్తు పనులు వేగవంతంగా చేశారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలను

## సద్వినియోగం చేసుకోవాలి



**చిలప్ చేడ్,11అక్టోబర్ (జనంసాక్షి):–** రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నాబార్డు డీడీఎం కృష్ణ తేజ అన్నారు.చిలప్ చేడ్ మండలంలోని ఫైజాబాద్ గ్రామంలో నాబార్డు రైతు ఉత్పత్తుల సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘం అధ్యక్షుడు యాషిన్ తో కలిసి నాబార్డు డీడీఎం కృష్ణ తేజ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని అన్నారు.ధాన్యంలో తేమశాతం 17కి మించకుండా ఉండాలని,బాగా ఎండబెట్టి తాలు మట్టి లేకుండా ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు.తూకం వేసిన వెంటనే రైతులకు తమ బ్యాంక్ అకౌంట్,పట్టా పాస్ బుక్,ఆధార్ కార్డు జిరాక్స్ సెంటర్ ఇంచార్జ్‌కు అందజేయాలన్నారు.ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ కాగానే 24 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమచేస్తారని తెలిపారు.ఎ గ్రేడ్ మద్దతు ధర 2389 రూపాయలు,సాధారణ రకం 2369 రూపాయలు,సన్నరకం వరి ధాన్యంకు అదనంగా బోనస్ 500 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని డీడీఎం కృష్ణ తేజ,ఎఫ్పీఓ అధ్యక్షుడు యాషిన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ అనిత,ఎఫ్పీఓ సిబ్బంది,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 3.5 లక్షల ఎల్ఓసీని బాధితులకు

## అందజేసిన నవీన్ గుప్తా



**శివ్వంపేట అక్టోబర్ 11 (జనంసాక్షి) :** మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన జంగం రాజు భార్య జ్యోతి కొంతకాలంగా అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ దావాఖానలో చికిత్స పొందుతున్నారు. బాధిత కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు వైద్య ఖర్చుల నిమిత్తం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి బాధితురాలికి 3 లక్షల 50 వేల ఎల్ఓసి నీ మంజూరు చేయించారు. ఈ ఎల్వోసి ని శనివారం శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఆదుకొని సహాయం చేసిన ఆవుల రాజీరెడ్డికి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా లకు జంగం రాజు తోపాటు ఆయన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆర్థిక సహాయం అందజేత



**చిన్న శంకరంపేట అక్టోబర్ 11(జనంసాక్షి):** మండలంలోని గజగట్లపల్లి గ్రామానికి చెందిన తుమ్మల శ్రీనివాస్ మరణించిన విషయం తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్, రాజు, రాములు, సత్తయ్య, పోచయ్య, మధు, సురేష్, కుటుంబ సభ్యులు శంకరయ్య, యాదగిరి, రవి, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు

# వీరశైవ లింగాయత్ సమాజం కమిటీ ఏకగ్రీవం

## సంగారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులుగా సిద్ధప్ప



**సంగారెడ్డి, అక్టోబర్ 11(జనంసాక్షి):** వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి నియోజకవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. శనివారం సంగారెడ్డి లోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు అధ్యక్షతన సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంగారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులుగా ఏఆర్ సిద్ధప్ప, ప్రధాన కార్యదర్శిగా పట్లోళ్ల శివకుమార్, సదాశివపేట మండల అధ్యక్షులుగా పట్లోళ్ల నాగేశ్వర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్, కోశాధికారి పోలీస్ సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులు కే. వీర మహేందర్, చల్మెడ బసవరాజ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గందిగా రాజు, గౌరవ సలహాదారులు అని శెట్టి జయప్రకాష్, జిల్లా యువజన కార్యదర్శి ఎనకపల్లి గణేష్ , దయానంద్, మహిళా విభాగం గౌరవ అధ్యక్షులు అరుణ కౌలాస్, అధ్యక్షురాలు పట్లోళ్ల అరుణ, ప్రధాన కార్యదర్శి గౌర్రె గట్టు శారద, ఉపాధ్యక్షులు ఉల్లిగడ్డల పద్మజ, జొన్నాల వసంత, పి జ్యోతి,ఏ మాధవి, అల్లం లలిత న్యాయవాది, కే. వీరమని పాల్గొన్నారు.

# విరిగిన విద్యుత్ స్తంభానికి మరమ్మతులు

## – జనంసాక్షి కథనానికి స్పందన



**మొగుడంపల్లి, అక్టోబర్ 11 (జనంసాక్షి):** మొగుడంపల్లి మండలంలోని ధన శ్రీ గ్రామంలో 11 కె.వి. విద్యుత్ స్టాంభం విరిగి ప్రమాదకరంగా మారి న విషయాన్ని "జనం సాక్షి" అక్టోబర్ 6న ప్రస్తావించిన విషయం తెలిసిందే. ఈ కథనానికి స్పందనగా విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టారు.గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు సంబంధిత సిబ్బంది రంగంలోకి దిగి విద్యుత్ స్టాంభాన్ని పునరుద్ధరించారు. గ్రామస్థులు జనం సాక్షి పత్రికకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, అధికారుల తక్షణ స్పందనపై సంతృప్తి వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలు "జనం సాక్షి" పత్రికకు ధన్యవాదాలు తెలియజేశారు. తమ సమస్యను వెలుగులోకి తెచ్చినమీదట అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు .మీడియా స్పందన వల్లే ఈ సమస్య త్వరగా పరిష్కారం అయింది. జనం సాక్షి దిన పత్రిక కు ధనశ్రీ గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రగాఢ సానుభూతి తెలియజేసిన అలంపూర్

## ఎమ్మెల్యే విజయుడు

**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 11 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన టీచర్ వెంకట్ రాములు సతీమణి విజయలక్ష్మి అనారోగ్యం తో మరణించడం జరిగింది . విషయం తెలిసిన వెంటనే శనివారము అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, వడ్డేపల్లి ఎన్. శ్రీనివాసులు ఇంటికి వెళ్లి భౌతికకాయాన్ని పూలమాల వేసి , కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి ప్రగాఢసానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జి.గజేంధర్ రెడ్డి, ఆర్.ఎన్ .బీచ్ పల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హై లెవెల్ బ్రిడ్జిలకి మోక్షమెప్పుడో?

## ప్రతి వర్షాకాలంలో మూడు గ్రామాల ప్రజలకు కష్టాలు



మక్తల్, అక్టోబర్ 11 (జనంసాక్షి) వర్షాకాలం వచ్చిందంటే చాలు మండల పరిధిలోని పులి మామిడి, బిజ్వార్, అవసలోనిపల్లి గ్రామాల మధ్య రాకపోకలకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ గ్రామాల మధ్య గల రహదారిపై హై లెవెల్ బ్రిడ్జిలకు మోక్షం ఎప్పుడు కలుగుతుందోనని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు భారీ వర్షాలకు పులిమామిడి చెరువు కట్ట మలుపు దగ్గర అదే విధంగా బిజ్వార్, అవుసలోనిపల్లి గ్రామాల మధ్య వాగుపై నీరు ఉధృతంగా ప్రవహిస్తూ వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తుందని తెలిపారు. ఎప్పుడో నిర్మించిన లో లెవెల్ బ్రిడ్జిలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని ప్రస్తుతం ఆ బ్రిడ్జిల పై నీరు ప్రవహిస్తుండడంతో రహదారి గుంతలమయం కావడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనరు. ఈ రహదారిపై ద్విచక్ర వాహనాలు మొదలు ఆటోలు, కార్లు, ట్రాక్టర్లలతో పాటు వివిధ రకాల భారీ వాహనాలపై ఈ మూడు గ్రామాలతో పాటు మగ్ధంపూర్, ఊట్కూర్, పెద్ద జట్రం, పాత పల్లి, ధన్వాడ గ్రామాలకు ప్రజలు ప్రయాణిస్తుంటారని, ప్రయాణికులకు మాత్రం ప్రయాణం ప్రాణ సంకటంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు వీటిపై హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మించి ప్రయాణికుల ఇక్కట్లు తొలగించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

# 14న రాష్ట్ర బంద్‌కు పిలుపు

### చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకుంటే రాష్ట్రం అగ్నిగుండమే

### బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్



మహబూబ్‌నగర్ బ్యూరో అక్టోబర్ 11(జనం సాక్షి ):స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధతతో కూడిన రిజర్వేషన్ల సాధనకై బీసీ దళపతి, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పి లుపు మేరకు ఈనెల 14 తారీఖున తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చిన బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవిందస్వామి, బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవిందస్వామి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని తెలంగాణ చౌరస్తాలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడం వల్లే బీసీలు రాజకీయంగా అణచి వేయబ డుతున్నారని చెల్లని జీవో,తెచ్చి కోర్టు స్టే ఇవ్వడానికి అవకాశం కల్పించారన్నారు, కేంద్ర ప్రభుత్వము 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు చేస్తే 50% సీలింగ్ విధానం అడ్డు కాలేదా, రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం పెంచితే మాధవ రెడ్డికి కళ్ళు మండడ మేంటి, . బీసీ రిజర్వేషన్ల ఈనెల 16 తారీకున భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని అధికార పార్టీతో పాటు, బి ఆర్ ఎస్, రాష్ట్ర బీజేపీ పార్టీలు కూడా బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.. పాలకుల కల్లబొల్లి మాటలకు కాలం చెల్లిందని ఈ నెల 14న నిర్వహిస్తున్న రాష్ట్ర బందుతో బీసీ డిక్లరేషన్ ను అమలు చేయడమా లేక ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడమా బంతి రేవంత్ రెడ్డి కోర్ట్ లోనే ఉందని అన్నారు, ఈనెల 14 తారీకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రాజకీయాలకతీతంగా బిసి కుల, ప్రజాసంఘాల నాయకులు అందరూ రాష్ట్ర బంద్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యర్థి సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శిఅరవింద్ స్వామి, బీసీ జాగృతి సేనరాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్, పాలమూరు యూనివర్సిటీ విద్యార్థి సంఘం అధ్యక్షులు తాయప్ప, బీసీ జాగృతి సేన కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సురభి విజయ్ కుమార్, బీసీ విద్యార్థి సంఘము జిల్లా ఉపాధ్యక్షలు, శివాజీ, ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్, జిల్లా కార్యదర్శి, నరేందర్, రవి, రాజేందర్, నవీన్, రామకృష్ణ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డులో ఆధునిక పరికరాలు



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11(జనం సాక్షి): నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీలో రైతుల శ్రేయసు కొరకు కొత్త కొనుగోలు చేసినటు వంటి ఆటోమేటిక్ వడ్ల,గ్రైన్ శుభ్రం పరిచే యంత్రాన్ని శనివారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆర్. శివ రెడ్డి వైస్ ఛైర్మన్ కొననగేరీ హన్మంతు ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తాహెర్ హుసైన్, బోయ శరణప్ప, జి. వెంకటయ్య, రాజారెడ్డి, చిన్న నర్సప్ప, కె. శివ కుమార్, వ్యాపార సంఘం ప్రెసిడెంట్ సంగు మంగల్గి, వ్యాపారస్తులు, హమాలీలు మరియు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ శివారెడ్డి మాట్లాడుతు ఆటోమేటిక్ వడ్ల,గ్రైన్ శుభ్రం పరిచే యంత్రము సింగల్ ఫేజ్ కరెంట్ ద్వారా పని చేస్తుందని తెలిపారు. మెషిన్ కి ఉన్న పైప్ ను ధాన్యం కుప్పలో ఉంచుతే ఎలాంటి హమాలీలు అవసరము లేకుండా ఆటోమేటిక్ గా ధన్యమును మెషిన్ తీసికొని జల్లడ, హై స్పీడ్ ఫ్యాన్ ద్వారా శుభ్రపర్చి తాళ్ళు, మట్టి పెడ్డలు, దుమ్ము ఇతర వ్యర్థాలు శుభ్రపర్చి ధాన్యాని నేరుగా సంచులో ట్రాక్టర్ ట్రాలీ లో నింపుతుందన్నారు. ఈ విధానం రైతులకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు.

# ఘనంగా 9వ ఆవిర్భావ దినోత్సవం



**గద్వాల నడిగడ్డ, (జనం సాక్షి)** గద్వాల జిల్లాలోని బీసీ టీచర్స్ యూనియన్ ఆఫీసులో గద్వాల జిల్లా ఏర్పాటు అయ్యి 9వ దినోత్సవాన్ని గద్వాల జిల్లా అఖిలపక్ష కమిటీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యమంలో పాల్గొని అమరులైన ఉద్యమకారులకు ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా ఉద్యమం కోసం ఆమరణ నిరాహార దీక్షలు చేసిన వ్యక్తుల ను గుర్తు చేసుకున్నారు. జిల్లా కోసం అనేకమంది వ్యక్తులు శక్తులు పార్టీలు ప్రజా సంఘాలు కుల సంఘాలు మేధావులు ఉద్యోగ సంఘాలు కార్మిక సంఘాలు ఐక్యమై పోరాటాలు చేసి జిల్లాను సాధించుకున్నారని ప్రజలందరి ఐక్యమత్యంతో సాధించుకున్న జిల్లా అభివృద్ధిలో వెనుకబడి ఉండడం సూచనీయమని అనేక విషయాల్లో నేటికీ అభివృద్ధి చెందలేదని విద్య ఉద్యోగం రోడ్ల సౌకర్యం మౌలిక సదుపాయాలు ఆఫీసులో విద్యాసంస్థలు ఎన్నో ఏర్పాటు కావాల్సి ఉందని జరగవలసిన అభివృద్ధి జరగలేదని కనీసం వచ్చే సంవత్సరంలోనైనా జిల్లాను అభివృద్ధి చేయడానికి రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు ఉద్యమ శక్తులు కలిసి పనిచేయాలని అభివృద్ధిని ఆమడ దూరంలో ఉంచి పార్టీలు దగా చేస్తున్నాయని ముక్తకంఠంతో ఖండించారు. కొత్త సంవత్సరంలో ప్రజాశక్తి నీ నిరూపించాలని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమములో అఖిలపక్ష కమిటీ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, మధుసూదన్ బాబు, సిపిఐ ఆంజనేయులు, సిపిఎం నరసింహ, బీఆర్ఎస్ కురువ పల్లయ్య, అతికూర్ రహమాన్, వాల్మీకి, పిడిఎస్యు రాజు, ముని మౌర్య,నాగన్న ,బీఎస్పీ రాజు, సునంద, అబ్రహం, కిరణ్, సాదిక్, మోహన్‌రావు, డాక్టర్ ప్రేమ్ కుమార్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఘనంగా మహిఫిలే మిలాద్ ముస్తఫా



భూత్పూర్ అక్టోబర్ 11(జనంసాక్షి):-మండల కేంద్రంలో మహమ్మద్ అలీమ్ ఖాద్రి నివాసం లో శుక్రవారం రాత్రి మహెఫిలే మిలాద్ ముస్తఫా, హల్ ఖా ఏ జికర్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ధార్మికవేత్త షహెజాదే గౌసే ఆజం హజ్రత్ సయ్యద్ ఆలే ముస్తఫా ఖాద్రీ అల్ జిలానీ అలీ పాష హాజరయ్యారు. ఆయన ధార్మిక సందేశం ఇచ్చారు. అల్లా చివరిదూత మహ్మద్ ప్రవక్త (స.అస) బోధనలు ప్రపంచమానవాళికి ఆదర్శనీయమని అన్నారు. ఎంతో మందికి మార్గదర్శకంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు బాబా షర్ఫోద్దీన్, కార్యదర్శి మహ్మద్ అహ్మద్, ఉపాధ్యక్షులు మహ్మద్ ఖాసిం ఖురేషి, మహ్మద్ జహంగీర్, సహాయ కార్యదర్శి మహ్మద్ నయీమ్, సయ్యద్ అబ్దుల్ ఖుద్దూస్,అంజుమనే బజ్మె ఖాద్రియా కజ్మియా సభ్యులు జహంగీర్ పాష ఖాద్రీ,మహ్మద్ ఇబ్రాహీం, మహ్మద్ షబ్బీర్, మహ్మద్ అఖ్తర్ ఖాద్రి, మహ్మద్ అసద్ ఖాద్రీ, మహ్మద్ అలీం ఖాద్రీ, రహిమత్ పాష భాద్రీ, మహ్మద్ రహీం ఖాద్రీ, అబ్దుల్ తాహెర్ ఖాద్రీ, అబ్దుల్ ఖాదర్ ఖాద్రీ, జమీర్ ఖాద్రీ, యూనుస్ ఖాద్రీ, ముహమ్మద్ ఖాన్ ఖాద్రీ, సుల్తాన్ పాష ఖాద్రీ, చాంద్ పాష ఖాద్రీ, మహ్మద్ అంజద్ ఖాద్రీ, సిరాజ్ ఖాద్రీ, తదితరులు పాల్గొన్నారు.

# చర్లకోల లక్ష్మమ్మ కు మండల నాయకుల ఘన నివాళి



**ఉర్కొండ, అక్టోబర్ 11 (జనం సాక్షి ) :** మాజీ మంత్రి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాతృమూర్తి చర్లకోల లక్ష్మమ్మ వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. శని వారం రోజు ఏక దశదినకర్మ వారి స్వగ్రామం తిమ్మాజీపేట మండలము ఆవాంఛ గ్రామములో నిర్వచించారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ద్యాప వీరారెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు వారి ఆత్మకు శాంతి కలగాలని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరుగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ప్రజప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# 6గ్యారెంటీ..ల్లో చేతులెత్తేసిన కాంగ్రెస్



**వనపర్తి టౌన్, అక్టోబర్ 11 జనం సాక్షి :** 6గ్యారెంటీ ల పేరుతో గద్దెనెక్కిన, కాంగ్రెస్ అమలు చేయకుండా చేతులెత్తేసిందని, బిఆర్ఎస్ యువజన పట్టణ అధ్యక్షులు సూర్యవంశం గిరి విమర్శిం చారు. శనివారం వనపర్తి పట్టణంలోని నాలుగో వార్డులో బిఆర్ఎస్ యువ నాయకులు సూర్యవంశం గిరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డుతో పాటు, వార్డులోని సమస్యలను ప్రజల ద్వారా తెలుసుకొని వాటి పరిష్కారం కోసం, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేశారు. వార్డు లో నెలకొన్న మురికి కాలువ, సిసి రోడ్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, మున్సిపల్ కమిషనర్ కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా దగ్గరుండి పరిష్కరించామని,నేడు ఆ పరిస్థితి లేదని ఇచ్చిన హామీలను నెరవేర్చక కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తిందన్నారు. ఇప్పటికైనా ప్రజలు మంచిని గుర్తించి తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. 6 గ్యారంటీల పెరు తో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క గ్యారెంటీని, కూడా పూర్తి స్థాయిలో అమలు చేయకుండా కాలం వెళ్ళబుచుతూ, పబ్బం గడుపుతున్నారని, దుయ్యబట్టారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పథకాలను అమలు చేయకుండా ప్రజలకు భాకిపడ్డారని, ఆ బాకిని ప్రజలకు చెల్లించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలతోనే ప్రపంచానికి భవిష్యత్తు కళావతమ్మ




వనపర్తి టౌన్ అక్టోబర్ 11 జనంసాక్షి : బాలికలతోనే ప్రపంచ భవిష్యత్తు ముడివడి ఉందని ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ కళావతమ్మ అన్నారు.శనివారం వనపర్తి ఆఫీస్ లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ( ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళా సమాఖ్య నేతలు బాలికలకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.మహిళలు మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ అధ్యక్షతన అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా బాలికలను పుట్టనిద్దాం చదవనిద్ధం ఎదగనిద్దాం అంటూ నినాదాలు చేశారు. కళావతమ్మ మాట్లాడుతూ ఈనాటి బాలికే రేపటి మహిళా అన్నారు. ఆకాశం, భూమిలో సగభాగంగా మహిళలు ఉన్నారన్నారు. వారి అభివృద్ధి లేకుండా ప్రపంచానికి మనుగడ లేదన్నారు. ఆడపిల్లలను కడుపు లోనే చంపేస్తున్నారని ఈ పరిస్థితి మారాలన్నారు. మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలను పెంచాలన్నారు. సమాజంలో చిన్న చూపు పోవాలన్నారు. మగ పిల్లలతో సమానంగా అంతకంటే ఎక్కువగా ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారన్నారు. కుటుంబాన్ని చక్కదిద్దటంలో మహిళల పాత్ర ఎంతో ఉందన్నారు. బాలికలను ఆరోగ్యవంతులుగా ఆదర్శంగా పెంచాలన్నారు. బాలికలు లేకుంటే సృష్టి లేదని, మానవజాతి అంతరిస్తుందన్నారు. బాలికలను సంరక్షించి ప్రపంచ మనుగడను కాపాడాలి అన్నారు.పట్టణ కన్వీనర్ జయమ్మ, జ్యోతి సుప్రియ రూప సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, చైల్డ్ ప్రొటెక్షన్ లీగల్ ఆఫీసర్ శివ, రమణ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు నంది అవార్డు అందుకున్న నగేష్

శివ్వంపేట అక్టోబర్ 11 జనంసాక్షి:




మక్స్ గ్లోబల్ పౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని నందమూరి తారక రామారావు కళా ప్రాంగణం లో శుక్రవారం జరిగిన అవార్డుల ప్రధానోత్సవ వేడుకలలో తెలంగాణ సంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ రావు దంపతుల చేతుల మీదుగా మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన జర్నలిస్ట్ నాగేష్ కు ఉత్తమ నంది అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌లు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రతి నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఎనలేని కృషి చేసిన జర్నలిస్టు సేవలను గుర్తించిన మక్స్ గ్లోబల్ పౌండేషన్ ఉత్తమ అవార్డులను అందించడం అభినందనీయమన్నారు. ఈ అవార్డు అందుకోవడమంటే మరింత బాధ్యతలు పెరిగినట్లేనన్నారు. బంగారు నంది అవార్డు గ్రహీత రాజీపేట నాగేష్ మాట్లాడుతూ అవార్డు అందుకోవడం తనకేంతో సంతోషంగా ఉందని, అవార్డు అందించిన మక్స్ గ్లోబల్ పౌండేషన్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ పౌండేషన్ ఎగ్జీక్యూటివ్ డైరెక్టర్ దినేష్, ఫౌండర్ కాజా సాబ్, ప్రెసిడెంట్ నీరజ గోని, మా టీవీ బిగ్ బాస్ 7 విన్నర్ పల్లవి ప్రశాంత్, అక్షర ఎడిటర్ డాక్టర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## రూ.10వేల సహాయం

చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 11 : చేర్యాల పట్టణానికి చెందిన బురగోని శ్రీనివాస్ గౌడ్,వయస్సు 48 సంవత్సరాలు, కల్లు గీత వృతి. తన రోజు వారి వృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో కాలుజారి కింద పడడంతో అతని నడుం భాగం, కాళ్లు, వెన్నుపూస విరిగి నడుం కింది భాగం ఏ మాత్రం స్పర్శ లేకుండా అచేతనంగా కదలలేని స్థితిలో ఉంటున్నాడు,కడు పేదరికంలో ఉన్నారని వీరికి ఉండడానికి కనీసం ఇళ్ళు కూడా లేదని,పెళ్లికి వచ్చిన ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నా విషయం కల్లు గీత కార్మిక సంఘ (కేజీకేఎస్)సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండ కింది అరుణ్ వీరి కుటుంబానికి సంబంధించిన వివరాలు కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా(కానా) వారికి తెలపడంతో ట్రస్ట్ సభ్యులు వెంటనే శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి రూ. 10,000 అక్షరాల (పది వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేర్యాల పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు (కేజీకేఎస్ నాయకులు) పచ్చిమడ్ల సిద్ధిరాములుగౌడ్, కేజీకేఎస్ పట్టణ నాయకులు అంబాల బుచ్చిరాములు,అంబటిగోపాల్, చెక్కిళ్ళ కనకయ్య,కేజీకేఎస్ చేర్యాల పట్టణ అద్యక్ష కార్యదర్శులు గుడాల గణేష్, పచ్చిమడ్ల రాములు, కేజీకేఎస్ పట్టణనాయకులు గుడాల రాజయ్య,బూడిద చందు, పోతుగంటిప్రసాద్, నేరెళ్ళ నరేష్,గొట్టిపర్తిరాజు,మునిని భాస్కర్, గుడాల ఐలయ్య, గుడాల యాదగిరి,పచ్చిమడ్ల కృష్ణమూర్తి, పచ్చిమడ్ల సత్తయ్య, పోతుగంటి రమేష్, పచ్చిమడ్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11(జనం సాక్షి):నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం ఆర్ ఎస్ ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పూర్తి గణవేష్ తో వేలాది మంది కార్యకర్తలు పతసంచలన్(శోభాయాత్ర):పళ్ళ హనుమాన్ మందిరం నుంచి శ్రీ గార్డెన్ వరకు నిర్వహించారు.శోభా యాత్రలో సంఘ కార్యకర్తలపై మహిళలు,స్నేహ మిత్ర మండలి సభ్యులు ,వివిధ సంఘాల కార్యార్తలు పూలు చల్లి ఘన స్వాగతం పలికారు.అనంతరం శ్రీ గార్డెన్ లో జరిగిన సభలో ప్రధాన వక్త సంస్కార భారతి ప్రాంత సహకార దర్శి చక్రవర్తి వేణుగోపాల్ మార్గ దర్శనం చేస్తూ దేశంలో సమరసత భావన నెలకొల్పడమే సంఘం ప్రధాన లక్ష్యం అన్నారు.వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని పేర్కొన్నారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరలక్ష్మి సరోదే, నగర సంఘ చాలక్ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి తో పాటు స్వయం సేవకులు పాల్గొన్నారు.

**ముదిరాజ్ సంఘం.. స్నేహ మిత్ర మండలి..**

**బలరామ రైతు సంఘం.... ఘన స్వాగతం..**

రాష్ట్రీయ స్వయంసేవక సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పథ సంచలన్ పాల్గొన్న స్వయం సేవకులకు నారాయణపేట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మెయిన్ చౌక్ వద్ద అలాగే భారతీయ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో సత్యనారాయణ చౌరస్తాలో పూలతో స్వాగతం పలికారు. అలాగే పలువురు స్వచ్ఛంద, ధార్మిక సంస్థలు స్వయం సేవకులకు పూలతో స్వాగతం పలికారు.

# కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ

చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 11: జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా సంఘటన్ సృజన్ అభియాన్-తెలంగాణ కార్యక్రమం థీమ్‌తో టీపీసీసీ ఆదేశాల మేరకు శనివారం జనగామలో జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశం నిర్వహించారు ముఖ్య ఉద్దేశ్యం ప్రజల నుండి వచ్చిన నాయకత్వాన్ని ప్రజల ద్వారానే ఎంపిక చేయడం. ఈ స్ఫూర్తితో ఏఐసీసీ అబ్జర్వర్లు తెలంగాణలోని ప్రతి జిల్లాలో నాయకులతో నేరుగా మాట్లాడి అభిప్రాయాలను సేకరిస్తున్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్ దేబాసిస్ పట్నాయక్, టీపీసీసీ అబ్జర్వర్లు ఎమ్మెల్యే శంకర్ నాయక్, ఎం.డి. అవేజ్, శ్రీకాంత్ యాదవ్, జువ్వాడి ఇంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్జర్వర్లు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలలో నుండి ప్రజానాయకులను ఎంపిక చేయడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అందులో భాగంగానే జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి ఆసక్తి గల ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రతి నాయకుడితో మేము వ్యక్తిగతంగా మాట్లాడి, వారి అభిప్రాయాలను తెలుసుకుంటామన్నారు. ఆ సమాచారం టీపీసీసీ, ఏఐసీసీకి




పంపబడుతుందని, దరఖాస్తు ఫారమ్‌ను మీడియా సమక్షంలో విడుదల చేశారు. ప్రస్తుత జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మరోసారి అధికారికంగా తన దరఖాస్తును ఏఐసీసీ, టీపీసీసీ అబ్జర్వర్లకు సమర్పించారు.అనంతరం ఏఐసీసీ,టీపీసీసీ అబ్జర్వర్లు జిల్లా నాయకులందరితో వ్యక్తిగతంగా (సీక్రెట్‌గా) అభిప్రాయ సేకరణ నిర్వహించి. సేకరించిన వివరాలు టీపీసీసీకి అందజేయబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైభవంగా శతాబ్ది ఉత్సవాలు జరుపుదాం

**పాండురంగం సార్ పిలుపు**

జడ్చర్ల, అక్టోబర్ 11 (జనంసాక్షి): చదువుకున్న బడి రుణం తీర్చుకునే అవకాశం వచ్చినందున ప్రతి పూర్వ విద్యార్థి భాగస్వాములై నవంబర్ లో జరిగే బాదేపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల శతాబ్ది సంబరాలను వైభవోపేతంగా జరుపు కుందామని పాండురంగం సార్ పిలుపు నిచ్చారు. పట్టణంలోని చంద్ర గార్డెన్‌లో శనివారం నిర్వహించిన బాదేపల్లి బాలుర జడ్పీ హైస్కూల్ శతాబ్ది ఉత్సవ సన్నాహక సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. 1925లో ప్రారంభమైన పాఠశాల దినదిన అభివృద్ధి చెందుతూ మూడు మీడియంలో బోధన సాగుతుందని వెల్లడించారు. బాదేపల్లి హై స్కూల్ పూర్వ విద్యార్థి కావడం అందులో చాలాకాలం పని చేయడం ఎంతో గర్వకారణం అన్నారు. అలాంటి పాఠశాల 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న సంబరాలను మనము పండుగల వైభవంగా జరుపుకోవాలని అన్నారు. ఉత్సవాలకు సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అభినందనీయులని కొనియాడారు. అలాగే సావనీర్ కు సహకరిస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సైతం ప్రశంసనీయులన్నారు. ప్రతి పూర్వ విద్యార్థి నిత్య విద్యార్థి లాగే భావించి ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని పెద్ద చిన్న తేడా లేకుండా అందరూ ఐకమత్యంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. గత స్మృతుల ను గుర్తు చేసుకున్న ఆయన భావోద్వేగానికి గురయ్యారు. సమావేశంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాజీ ఉపాధ్యాయులు శంకర్ రెడ్డి, బాల్ రెడ్డి, విశ్వనాథం, చంద్రారెడ్డి రామాంజనేయ రెడ్డి, జమీల బేగం నయీముద్దీన్ లు మాట్లాడుతూ ఉత్సవాలలో భాగస్వాములు కావడం తమకు ఎంతో గర్వకారణమన్నారు. ఎంఈఓ మంజులాదేవి, ప్రధానోపాధ్యాయులు చంద్రకళ



మాట్లాడుతూ ఉత్సవాల సమయంలో తాము పని చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. కమిటీ అధ్యక్షుడు రవిశంకర్ మాట్లాడుతూ సన్నాహక సమావేశానికి హాజరైన పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో బార్ కౌన్సిల్ సభ్యులు గిరిధర్ రావు, కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి రమణ, ఉపాధ్యక్షులు జినురాల సత్యం, వెంకటేష్, ఇబ్రహీం, గోపాల్, ప్రకాశ్ చారి, సంతోష్ చారి,కే. సత్యం, టైటస్, రాజు గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆనంద్, మౌనిక, సభ్యులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## దర్గా ఉర్సు ఉత్సవాల్లో టీజీ ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి టౌన్ అక్టోబర్ 11 (జనం సాక్షి) : సంగారెడ్డి పట్టణ శివారులోని హజ్రత్ మౌలానా అల్ హజ్ హబీబ్ అహ్మద్ బిన్ ఒమర్ అల్ మారూఫ్ హబీబ్ ఇర్ఫాన్ అలీ షా బంద నవాజి (ఇర్ఫాని దర్గా) 23వ ఉర్సు ఉత్సవాలలో టీజీ ఐ ఐ సి చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి టీ పి ఫీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంతకిషన్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఉర్సు ఉత్సవాలు రెండు రోజుల పాటు జరుగనున్నాయని పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ తెలిపారు. ప్రతి ఏడాది రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. అహ్మద్ బిన్ ఉమర్ ఇర్ఫానీ, నోమాన్ బిన్ ఉమర్ ఇర్ఫానీ, ఆర్గనైజింగ్ ఇంచార్జ్ దర్గా కమిటీ షేక్ షకీల్ అహ్మద్ ఇర్ఫానీ, షబ్బీర్ అహ్మద్ హష్మీ, సయీద్ బిన్ సాలెహ్, మహమ్మద్ బిన్ యహియ ఇర్ఫానీ, సలీమ్ ఖాన్,మీర్ అసద్‌అలీ ఇర్ఫానీ, అతర్ గౌస్వి పాల్గొన్నారు.

